దక్షిణాసియా కాలేజీల ప్రస్థానం.. ఐఐటీడీ అగ్రస్థానం

రణతంబోర్ టైగర్ రిజర్వులో 25 పులులు మాయం

ముఖ్యాంశాలు

- రాజస్థాన్‌లోని రణతంబోర్ టైగర్ రిజర్వులో ఉన్న 75 పులుల్లో 25 పులులు కనిపించకుండా పోయాయని రాజస్థాన్ ప్రధాన వన్యప్రాణి సంరక్షణ అధికారి(సీడబ్ల్యూడబ్ల్యూ) పవన్ కుమార్ ఉపాధ్యాయ పేర్కొన్నారు.
- తక్షణమే విచారణ జరిపి 2 నెలల్లో నివేదిక ఇవ్వాలని అధికారులకు పవన్ కుమార్ ఉపాధ్యాయ ఆదేశించారు.
- ఇందుకోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కమిటీని కూడా నియమించబడింది.
- 2024లో ఇంత ఎక్కువ సంఖ్యలో పులులు కనిపించకపోవడం ఇదే మొదటిసారి. అంతకుముందు, జనవరి 2019, జనవరి 2022 మధ్య రణతంబోర్ టైగర్ రిజర్వు నుంచి 13 పులులు తప్పిపోయినట్లు నివేదించబడింది.
- ప్రత్యేక కమిటీ పర్యవేక్షణ రికార్డులను సమీక్షిస్తుంది, ఉద్యానవన అధికారుల ద్వారా ఏవైనా లోపాలు కనుగొనే చర్యను సిఫారసు చేస్తుంది.
- 2024, అక్టోబరు 14 నాటి అధికారిక నివేదిక ప్రకారం 14 పులుల ఆచూకీ ఏడాదికిపైగా, మిగిలిన 11 పులులు కొన్ని నెలలుగా కనిపించడం లేదని తెలుస్తుంది.

రణతంబోర్ టైగర్ రిజర్వు

- తూర్పు రాజస్థాన్‌లోని ఆరావళి, వింధ్య శ్రేణుల్లో ఉంది.
- ఉత్తర భారతదేశంలోని అతిపెద్ద పులుల సంరక్షణ కేంద్రాల్లో ఇది ఒకటి.
- ఇది ఒకప్పుడు జైపూర్ మహారాజులకు రాజ వేట ప్రదేశం.
- దక్షిణాన చంబల్ నది, ఉత్తరాన బనాస్ నదులు ప్రవహిస్తున్నాయి.

రణతంబోర్ ఫోర్ట్ : 10వ శతంలో నిర్మించబడింది. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది.

వృక్షసంపద : ఉష్ణమండల పొడి ఆకురాల్చే, ఉష్ణమండల పొదలు ఎక్కువగా ఉంటాయి.

వృక్షజాలం : పీఠభూమి వద్ద గడ్డి భూములతో కలిసిపోయిన ధోక్ చెట్లు (అనోజిసస్ పెండ్యులా), లోయల్లో పచ్చిక భూములున్నాయి.

జంతుజాలం : పులి, చిరుతపులి, అడవి పంది, బద్ధకపు ఎలుగుబంటి (స్లాత్), చారల హైనా, రీసస్ మకాక్ మొదలైనవి ఇక్కడ కనిపిస్తాయి.

భారత హాకీ పురుషుల జట్టుకు ప్రత్యేక పురస్కారం

- అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) శతాబ్ది ఉత్సవాల వేళ పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన భారత హాకీ పురుషుల జట్టుకు ప్రత్యేక పురస్కారం ఎఫ్ఐహెచ్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభించింది.
- ఎఫ్ఐహెచ్ అధ్యక్షుడు తయ్యబ్ ఇక్రమ్, ఫ్రెంచ్ హాకీ సమాఖ్య చీఫ్ ఇసబెల్లె ఈ పురస్కారాన్ని హాకీ ఇండియా కార్యదర్శి భోళానాథ్ సింగ్‌కి అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) కాంగ్రెస్‌లో ప్రదానం చేశారు.

నియామక ప్రక్రియ మధ్యలో నిబంధనలు మార్చడానికి వీల్లేదు

- ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ ప్రారంభమైన తర్వాత, ప్రక్రియ మధ్యలో అర్హతా ప్రమాణాలను మార్చడానికి వీల్లేదని, నియామక ప్రక్రియ మధ్యలో అవసరాన్నిబట్టి నిబంధనల్లో మార్పులు చేస్తామని ముందుగా సమాచారం ఇవ్వకుండా నిబంధనలను మార్చకూడదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది.

తేజ్ ప్రకాష్ పాఠక్ వర్సెస్ రాజస్థాన్ హైకోర్టు కేసు నేపథ్యం:

- రాజస్థాన్ హైకోర్టు 2007 సెప్టెంబర్ 17న రాజస్థాన్ హైకోర్టులో 13 అనువాదకుల పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీచేసింది. ఆ తర్వాత ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియలో తప్పిదాలు జరగడంతో అన్యాయం జరిగిందంటూ బాధిత అభ్యర్థులు రాజస్థాన్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.
- 2010, మార్చిలో ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
- ఈ కేసును విచారించిన జస్టిస్ ఆర్ఎం లోధా నేతృత్వంలోని రాజ్యంగ ధర్మాసనం 2023, జూలై 18న తీర్పును రిజర్వ్ చేయగా డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజా తీర్పుని 2024. నవంబర్ 7న (గురువారం) వెలువరించింది.

తీర్పులోని ముఖ్యాంశాలు

కె.మంజుశ్రీ వర్సెస్ ఏపీ ప్రభుత్వం కేసు(2008)

- ఏదైనా నియామక ప్రక్రియ అనేది దరఖాస్తుల స్వీకరణకు ఇచ్చిన ప్రకటనతో మొదలవుతుంది. పోస్టుల భర్తీతో ముగుస్తుంది. ఈ మధ్య కాలంలో నియమాలను మార్చడానికి వీల్లేదు.
- ఒకవేళ మార్చాల్సి వస్తే నోటిఫికేషన్ వెలువడటానికి ముందే మార్చాలి. లేదంటే మధ్యలో మార్చాల్సి రావొచ్చేమో అనే విషయాన్ని నోటిఫికేషన్‌లోనే ప్రస్తావించాలి. అటువంటివి చెప్పకుండా హఠాత్తుగా అభ్యర్థులను హతాశులను చేసేలా నియమాలను మార్చొద్దు.
- ఒకవేళ మారిస్తే అవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను వివాదాలను తట్టుకుని నిలబడగలగాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. –
- ఈ సందర్భంగా 2008లో సుప్రీంకోర్టు ఇచ్చిన కె. మంజుశ్రీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసు తీర్పును కోర్టు సమర్థించింది. దీంతోపాటు హర్యానా ప్రభుత్వం వర్సెస్ సుభాష్ చందర్ మార్వాహ కేసు 1973ను సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది.
- సెలక్ట్ జాబితా నుంచి ఉద్యోగుల ఎంపికను మార్వాహ కేసు స్పష్టంచేస్తే, సెలక్ట్ జాబితాలోకి ఎలా చేర్చాలనే అంశాలను మంజుశ్రీ కేసు వివరిస్తోందని పేర్కొంది.
- నియామక ప్రక్రియ జరుగుతున్నప్పటికే అమల్లో ఉన్న నిబంధనలకు కట్టుబడాల్సిన ఉద్యోగ నియామక సంస్థలు భర్తీ ప్రకియను ఒక తర్కబద్ధమైన ముగింపునకు తీసుకొచ్చేందుకు తగిన విధానం రూపొందించుకోవచ్చు.
- అయితే ఆ విధానం పారదర్శకంగా ఉండాలని పేర్కొంది. వివక్షకు తావిచ్చేలా ఏకపక్షంగా ఉండకూడదు.
- సాధించాల్సిన లక్ష్యానికి హేతుబద్ధ సంబంధాన్ని కలిగి ఉండాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 ప్రమాణాలను సంతృప్తిపరచాలని ధర్మాసనం స్పష్టం చేసింది.
- ఖాళీలు ఉన్నట్లయితే రాష్ట్రం, దాని అనుబంధ సంస్థలు ఎంపిక జాబితాలో చేర్చుకొనేందుకు పరిశీలనలో ఉన్న వ్యక్తుల నియామకాలను ఏకపక్షంగా తిరస్కరించకూడదని పేర్కొంది.
- భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ప్రమాణాలను ఏర్పరిచే అధికారాన్ని అప్పటికే అమల్లో ఉన్న నిబంధనలు, దరఖాస్తులు కోరుతూ ఇచ్చిన ప్రకటన సంబంధిత సంస్థకు ఇస్తే ఆ ప్రమాణాన్ని నిర్దేశిత దశకు ముందే ఖరారు చేసుకోవాలి. అప్పుడు అభ్యర్థి లేదా మూల్యాంకనకర్త /పరీక్షకుడు / ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ఆశ్చర్యపోరని ధర్మాసనం తెలిపింది.

క్యూఎస్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2025

- ప్రపంచ ప్రసిద్ధ క్వాక్వరెల్లి సైమండ్స్ (క్యూఎస్) వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ సంస్థ ఆసియా 2025 జాబితాను విడుదల చేసింది.
- ఆసియా ప్రాంతం నుంచి మొత్తం 984 విశ్వవిద్యాలయాలు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా అందులో భారత్ నుంచి 22 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి.
- ఆసియాలోని టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో భారతదేశానికి చెందిన 6 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి.

జాబితాలో భారత్ విశ్వవిద్యాలయాలు

- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటీడీ) – ర్యాంక్ 44
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే (ఐఐటీబీ) – ర్యాంక్ 48
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ (ఐఐటీఎం) – ర్యాంక్ 56
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్ (ఐఐటీ–కేజీపీ) – ర్యాంక్ 60
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ – ర్యాంక్ 62
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్ (ఐఐటీకే) – 67వ ర్యాంకు

దక్షిణాసియా కేటగిరీలో

- భారత్, పాకిస్థాన్‌కు చెందిన విశ్వవిద్యాలయాలు ఉన్న దక్షిణాసియా కేటగిరీలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటీడీ) 308 విశ్వవిద్యాలయాల్లో అగ్రస్థానాన్ని దక్కించుకుంది.
- దక్షిణాసియా కేటగిరీలో టాప్ 10 విశ్వవిద్యాలయాల్లో 7 భారతీయ విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి.
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ (ఎన్‌యూఎస్టీ) ఇస్లామాబాద్ దక్షిణాసియా విభాగంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్ (ఐఐటీకే)తో కలిసి 6వ స్థానాన్ని పంచుకుంది.

ఏ అంశాల ఆధారంగా ఈ ర్యాంకులు ఇస్తారు?

- అంతర్జాతీయ ఫ్యాకల్టీ, పీహెచ్‌డీతో కూడిన సిబ్బంది, ఫ్యాకల్టీ స్టూడెంట్ రేషియో, ఇన్ బౌండ్ ఎక్స్ఛేంజ్, అకడమిక్ ఖ్యాతి, పేపర్ సైటేషన్స్, ఫ్యాకల్టీ పేపర్స్, ఇంటర్నేషనల్ రీసెర్చ్ నెట్‌వర్క్, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్, ఔట్ బౌండ్ ఎక్స్ఛేంజ్, ఎంప్లాయర్ రెప్యూషన్.

ఆటోమేటెడ్ కార్గో ట్రాన్స్‌పోర్ట్ కారిడార్

- జపాన్ రాజధాని టోక్యో నుంచి ఒసాకా వరకు 515 కిలోమీటర్ల (320 మైళ్లు) సరికొత్త సరుకు రవాణా వ్యవస్థను జపాన్ తీసుకువస్తుంది.
- ఇంతకుముందు ఎక్కడా లేనటువంటి రీతిలో 'ఆటోమేటెడ్ కార్గో ట్రాన్స్‌పోర్ట్ కారిడార్' కన్వేయర్ బెల్ట్ రోడ్‌ను నిర్మించనుంది.
- జపాన్ నిర్మిస్తున్న ఈ కారిడార్‌ను ఆటో ఫ్లో రోడ్ అని కూడా పిలుస్తున్నారు.

ఎందుకీ కారిడార్?

- ట్రక్ డ్రైవర్ల కొరతను అధిగమించటం, అత్యంత వేగవంతమైన సరుకు రవాణా వ్యవస్థను నెలకొల్పటం జపాన్ ఉద్దేశం.
- 'కేవలం సరుకు రవాణా కోసం ఓ రోడ్డును ఏర్పాటు చేయటమే 'ఆటో ఫ్లో రోడ్' ఉద్దేశం.
- ట్రయల్ రన్ 2027 లేదా 2028 మొదట్లో చేపట్టనుంది.
- 2030 మధ్య నాటికి ఈ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.
- ఇది 24 గంటలపాటు అందుబాటులో ఉండే మానవ రహిత రవాణా వ్యవస్థ. ఈ కారిడార్ రోజూ 25,000 ట్రక్ డ్రైవర్ల పనిని చేస్తుంది.

ఇదెలా పనిచేస్తుంది?

- ఆటో ఫ్లో రోడ్డుపై మూడు వేర్వేరు మార్గాలుంటాయి. వీటిపై కార్గో ప్యాలెట్స్ (సరుకు మోసుకెళ్లే డ్రైవర్‌లెస్ వెహికల్స్) ప్రయాణిస్తాయి.
- రోబోటిక్స్‌తో 'కార్గో ప్యాలెట్స్' కాన్వాయ్‌ను నియంత్రిస్తారు.
- గమ్యస్థానం రాగానే కార్గో ప్యాలెట్స్‌లోని సరుకును పై నుంచి రోబోటిక్స్ లాగేస్తాయి. లోడింగ్, అన్‌లోడింగ్ సెకన్ల వ్యవధిలో జరిగిపోతుంది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

బెల్‌లో ఇంజినీర్లు..

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 229
- **పోస్టులు:** ఇంజినీర్లు
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 10
- **వెబ్‌సైట్:** https://bel-india.in

ఐడీబీఐలో..

ఐడీబీఐలో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 500
- **పోస్టులు:** జూనియర్ అసిస్టెంట్ మేనేజర్, అగ్రి అసెట్ ఆఫీసర్ స్పెషలిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 30
- **వెబ్‌సైట్:** https://www.idbibank.in

సీడాక్‌లో...

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 265
- **పోస్టులు:** కార్పొరేట్ కమ్యూనికేషన్ అసోసియేట్, ఆఫీసర్ (మార్కెటింగ్), ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 5
- **వెబ్‌సైట్:** https://www.cdac.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఎకానమీ, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొన్నారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం ఏ రోజున జరుపుకొంటారు?
1) అక్టోబర్ 12 2) అక్టోబర్ 14
3) అక్టోబర్ 16 4) అక్టోబర్ 18

2. ఎనిమిది వేల మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రపంచంలోని 14 శిఖరాలను అధిరోహించి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పిన అతి పిన్న వయస్కుడు ఎవరు?
1) కొమిరిటా షెర్పా
2) నిమారించి షెర్పా
3) నిర్మల్ పుర్జా
4) మింగమ గయా

3. 2024, అక్టోబర్‌లో ఏ దేశం యునిసెఫ్‌కు ఆరోగ్య, పోషకాహార మద్దతులో 3వ అతి పెద్ద సరఫరాదారుగా అవతరించింది?
1) ఇండియా 2) యూఎస్ఏ
3) చైనా 4) రష్యా

4. 2024లో చైనాలోని శిషాపంగ్మా పర్వతాన్ని స్కేట్ చేసిన మొదటి భారతీయుడు?
1) సంతోష్ యాదవ్
2) టెంజింగ్ నోర్గే
3) అర్జున్ వాజ్‌పాయ్
4) బచేంద్రిపాల్

5. 2024లో 52 గూఢచారి ఉపగ్రహాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన ప్రాజెక్టు పేరు?
1) ప్రాజెక్ట్ రిశాట్
2) మంగళ్‌యాన్–2
3) స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్–3
4) ప్రాజెక్ట్ గగన్‌యాన్

6. 2024లో కులాల సర్వేను ప్రారంభించిన మూడో రాష్ట్రం?
1) ఏపీ 2) మహారాష్ట్ర
3) తెలంగాణ 4) బీహార్

7. ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలకు ప్రతిస్పందనగా 2024లో ఇజ్రాయెల్‌కు యూఎస్ ఏ క్షిపణి రక్షణ వ్యవస్థను మోహరించింది?
1) S–400 2) C–Dome
3) THAAD 4) Iron Dome

8. ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఏ సంవత్సరంలో మొదటిసారి జరుపుకొన్నారు?
1) 2008 2) 2010
3) 2012 4) 2014

9. అంతర్జాతీయ కుల్లు దసరా ఉత్సవం ఏ రాష్ట్రంలో జరుగుతుంది?
1) కర్ణాటక 2) తెలంగాణ
3) ఏపీ 4) హిమాచల్ ప్రదేశ్

10. 2024, అక్టోబర్‌లో రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించే లక్ష్యంతో ఏ ఇన్‌స్టిట్యూట్ కాంపాక్ట్ పరికరాన్ని ప్రవేశపెట్టింది?
1) ఐఐటీ కాన్పూర్
2) ఐఐటీ ఢిల్లీ
3) ఐఐటీ మద్రాస్
4) ఐఐటీ ఇండోర్

11. 2024 ఏటీపీ షాంఘై మాస్టర్స్ టెన్నిస్ టోర్నమెంట్ సింగిల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) కార్లోస్ అల్కరాజ్
2) నొవాక్ జకోవిచ్
3) డానియెల్ మెద్వెదేవ్
4) జన్నిక్ సిన్నర్

12. భారత సైన్యం దాని మొదటి సమగ్ర టీ–90 భీష్మ ట్యాంక్‌ను విడుదల చేయడానికి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.
ఎ. ఇది ఫైర్ పవర్, వేగం, రక్షణకు ప్రసిద్ధి చెందింది
బి. ఇది 125 మి.మీ స్మూత్‌బార్‌గన్‌తో అమర్చి ఉంటుంది, ఇది వివిధ రకాల షెల్స్‌ను కాల్చగలదు
సరైన జవాబును ఎంచుకోండి?
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

13. ఏ రాష్ట్రం/యూటీలో రాష్ట్రపతి పాలనను రద్దు చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది?
1) మహారాష్ట్ర 2) లడఖ్
3) తమిళనాడు 4) జమ్మూ కశ్మీర్

14. 14వ మహారత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌గా ఏది అప్‌గ్రేడ్ అయింది?
1) ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా
2) భారత్ కోకింగ్ కోల్
3) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్
4) భారత్ ఎలక్ట్రిక్స్ లిమిటెడ్

15. 2024, అక్టోబర్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రూ.2,236 కోట్లతో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఎన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు?
1) 40 2) 50 3) 75 4) 100

16. 2024, అక్టోబర్‌లో కేంద్రం 2024–25 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు మొదటి విడతను గ్రామీణ స్థానిక సంస్థల కోసం ఏ రాష్ట్రాలకు విడుదల చేసింది?
1) ఏపీ, రాజస్థాన్
2) పంజాబ్, రాజస్థాన్
3) హర్యానా, రాజస్థాన్
4) ఏపీ, గుజరాత్

17. పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ప్రభుత్వ ఇ–మార్కెట్ ప్లేస్ సీఈవో అదనపు బాధ్యతలను ప్రభుత్వం ఎవరికి అప్పగించింది?
1) మనిశ్ తివారి 2) ఆర్తి సరినా
3) ఏకే సక్సేనా 4) ఎల్ సత్య శ్రీనివాస్

18. ఇటీవల వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ 2025లో గ్లోబల్ మర్చండైజ్ ట్రేడ్ పరిమాణం కోసం దాని వృద్ధి అంచనాను 3.3 శాతం నుంచి ఎంత శాతానికి తగ్గించింది?
1) 3.2 2) 3.1
3) 3.0 4) 2.8

19. ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ 2025 కోసం ఏ దేశం ఆతిథ్య హక్కులను పొందింది?
1) ఇండియా 2) ఆస్ట్రేలియా
3) రష్యా 4) యూకే

20. ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన అధికారి పేరు?
1) ఎస్. పరమేశ్ 2) రాకేశ్ పాల్
3) విభూషణ్ వర్మ 4) విక్రమ్ సింగ్

సమాధానాలు			
1. 2	2. 2	3. 1	4. 3
5. 3	6. 3	7. 3	8. 2
9. 4	10. 4	11. 4	12. 3
13. 4	14. 3	15. 3	16. 1
17. 4	18. 3	19. 1	20. 1

1. 75వ అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ కాంగ్రెస్ (ఐఏసీ) ఇటలీలోని మిలాన్‌లోని మైకో కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ఈ ఐఏసీ థీమ్ ఏమిటి?
1) Responsible space for sustainability
2) Space for all
3) Inspire, innovate, discover for the benefit of mankind
4) IAF connecting all space people

2. కేంద్ర భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ జిల్లాలో ఎక్స్ బ్యాండ్ రాడార్‌ను ఏర్పాటు చేసింది?
1) త్రిశూర్ 2) కాసరగోడ్
3) వయనాడ్ 4) కోజికోడ్

3. జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినవారు?
1) గులాంనబీ ఆజాద్
2) ఒమర్ అబ్దుల్లా
3) మెహబూబా ముఫ్తీ
4) ముఫ్తీ మహ్మద్

4. జాతీయ కిశోర్ కుమార్ అవార్డును అందుకున్నవారు?
1) అక్షయ్ కుమార్
2) అనురాగ్ కశ్యప్
3) యశ్ చోప్రా
4) రాజ్‌కుమార్ హిరాని

5. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025–28 కాలానికి సంబంధించి తదుపరి బడ్జెట్ కోసం ప్రతిజ్ఞలో ఎన్ని బిలియన్ డాలర్ల వరకు పొందింది?
1) $ 1 బిలియన్ 2) $ 2 బిలియన్
3) $ 3 బిలియన్ 4) $ 4 బిలియన్

6. దేశ రెండో నీతాకోక చిలుకల వైవిధ్య కేంద్రంగా ఉద్భవించిన పార్కు?
1) కార్బెట్ జాతీయ పార్కు
2) కజిరంగా జాతీయ పార్కు
3) మాధవ్ జాతీయ పార్కు
4) బాంధవ్‌గఢ్ జాతీయ పార్కు

7. రాబోయే మార్కెటింగ్ సీజన్ 2025 కోసం రబీ పంటలకు నూతన కనీస మద్దతు ధరలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. గోధుమలకు ఎంఎస్‌పీ క్వింటాల్‌కు ఎంత పెరిగింది?
1) రూ.150 2) రూ.250
3) రూ.300 4) రూ.350

8. జనరల్ అటామిక్స్ తయారు చేసిన ఎన్ప్రిడేటర్ ఎం2–9బీ హై ఆల్టిట్యూడ్‌లాండ్ ఎండ్యూరెన్స్ యూఏవీల సేకరణ కోసం భారత్ యూఎస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది?
1) 10 2) 16 3) 21 4) 31

9. నవంబర్ 3 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ అసెంబ్లీ ఏడో సెషన్ జరిగింది. ఐఎస్ఏలో 119వ సభ్య దేశం ఏది?
1) స్పెయిన్ 2) నార్వే
3) రొమేనియా 4) మాల్టా

10. హర్యానా గవర్నర్ ఎవరు?
1) కర్లాజ్ మిశ్రా 2) ఎన్‌డీ తివారీ
3) రమేశ్ బెయిస్
4) బండారు దత్తాత్రేయ

11. శివగామి సుందరి నందా తర్వాత హోం మంత్రిత్వ శాఖలో ప్రత్యేక కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?
1) ప్రవీణ్ వశిష్ట 2) పార్థ ప్రతిమ్
3) శక్తికాంత దాస్ 4) దిలీప్ ఆస్బే

12. ఆర్థిక మంత్రిత్వ శాఖల డేటా ప్రకారం భారత్‌కు ప్రముఖ దిగుమతి దేశం?
1) చైనా 2) రష్యా
3) యూఏఈ 4) ఇండియా

13. సింగపూర్‌లో మొదటి శాఖను ప్రారంభించిన బ్యాంక్ ఏది?
1) SBI
2) Bank of baroda
3) PNB 4) HDFC bank

14. చంద్రయాన్–3 మిషన్ కోసం ఇటీవల ఏ భారతీయుడు ఐఏఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డును అందుకున్నాడు?
1) మనోజ్ గోవిల్ 2) పీకే మిశ్రా
3) ఎస్ సోమనాథ్ 4) పవన్ కుమార్

15. బృహస్పతి చంద్రుడిని అన్వేషించడానికి యూరోపా క్లిప్పర్ మిషన్‌ను ప్రారంభించిన అంతరిక్ష సంస్థ?
1) ISRO 2) NASA
3) CNSR 4) ESA

16. అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఎం2–9బీ ప్రిడేటర్ డ్రోన్‌ల ప్రాథమిక ప్రయోజనం ఏమిటి?
1) Surveillance and reconnaissance
2) Agricultural monitoring
3) Weather forecasting
4) None of the above

17. 2024, అక్టోబర్‌లో సినిమా సహ నిర్మాణం, సాంస్కృతిక సంబంధాలను పెంచడానికి భారత్ సహా ఏ దేశం ఆడియో విజువల్ కో ప్రొడక్షన్ ఒప్పందంపై సంతకం చేశాయి?
1) ఒమన్ 2) మలేషియా
3) ఆస్ట్రేలియా 4) కొలంబియా

18. బెంగళూరుకు చెందిన ఇన్‌సర్‌టెక్ సంస్థ అకోలో ఇటీవల ప్రారంభించిన జీవిత బీమా విభాగం అకోలైఫ్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) అనుఖ్ శర్మ 2) రాజేశ్ షా
3) సందీప్ గోయంకా
4) రితికా జా

19. పారిశ్రామిక, ఆర్థిక వృద్ధిని పెంచడానికి ఆరు పరివర్తన విధానాలను ఏ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది?
1) ఉత్తరప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) ఏపీ

20. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను కేంద్ర మంత్రి జయంత్‌చౌదరి ఎక్కడ ప్రారంభించారు?
1) హైదరాబాద్ 2) ముంబయి
3) విశాఖపట్నం 4) జైపూర్

21. రాష్ట్రపతి ముర్ము ఏ దేశం నుంచి పొలిటికల్ సైన్స్ రంగంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు?
1) లెబనాన్ 2) ఇజ్రాయెల్
3) బైరుట్ 4) అల్జీరియా

22. ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు?
1) శుభా టోలె 2) నికితా పోర్వల్
3) మర్ము 4) పమేలా సత్పతి

23. 2024, అక్టోబర్‌లో చరిత్రాత్మక చర్యలో లేడి జస్టిస్ విగ్రహం పునఃరూపకల్పన సంస్కరణను ఏ సంస్థ ఆవిష్కరించింది?
1) RBI
2) National judicial academy
3) Supreme court of India
4) Law commission of India

24. ముంబైలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన అందాల పోటీలో 60వ ఎడిషనల్ ఫెమినా మిస్ ఇండియా 2024 కిరీటాన్ని ఎవరు గెలుచుకున్నారు?
1) ఆయూషి శర్మ 2) రేఖా పాండే
3) నేహా పాండే 4) నికితా పోర్వల్

సమాధానాలు			
1. 1	2. 3	3. 2	4. 4
5. 1	6. 2	7. 1	8. 4
9. 4	10. 4	11. 1	12. 1
13. 4	14. 3	15. 2	16. 1
17. 4	18. 3	19. 4	20. 3
21. 4	22. 1	23. 3	24. 4

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639